ల్యాండ్ యుటిలైజేషన్ సర్వే పకడ్బందీగా చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్, జూన్ 25: ల్యాండ్ యుటిలైజేషన్ సర్వేను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలో భూసర్వేపై పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, ఐకేపీ సీసీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయికి వెళ్లి వ్యవసాయ భూముల్లో వ్యవసాయం చేస్తున్నారా, నిర్మాణాలు ఉన్నాయా, ప్లాంటింగ్ చేశారా అనే అంశాలపై సమగ్రంగా వివరాలు సేకరించాలని ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీవో జగన్‌మోహన్ రెడ్డి, ఏవో సత్యం, ఏఈవోలు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఐకేసీ సీసీలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థులకు పతకాలు

కొత్తపల్లి, జూన్ 25: ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలకు చెందిన ఏ రితిక అండర్-15 కటా విభాగంలో బంగారు పతకం, వెపన్ విభాగంలో రజత పతకం, ఏ సిరిసహస్ర అండర్-14 కటా, వెపన్ విభాగంలో బంగారు, కాంస్య పతకాలు సాధించారు. వీరిని మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత డా. వీ నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అభినందించారు.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS / DISTRICT REGISTRAR AT : KARIMNAGAR

A.R.B. No. 787 of 2022

Between:-

M/S. MANDIRA CHIT FUNDS PRIVATE LIMITED., H.No. 13-78, 2nd Floor, Warangal Road, Huzurabad, Opp: HDFC Bank, Huzurabad Branch, Represents by its Branch Foreman Sri N. Ganesh S/o Ankoos, Age: (32) years, Occupation: Foremen of above chit fund

KESHABOINA THIRUPATHI & Others ...Disputant

Opponent No.1) KESHABOINA THIRUPATHI S/o RAJAKOMURAIAH, Age: 33 yrs, Occ: Business, R/o. H.No. 1-26, Bornapally, Huzurabad, Dist: Karimnagar. ...Opponent

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you. But you have failed to receive the same. The above dispute is posted on **11-07-2024** for your appearance. On that day you have to appear in person at 11-00 A.M. before the Deputy Registrar of Chits, Karimnagar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR.**

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS / DISTRICT REGISTRAR AT : KARIMNAGAR

A.R.B. No. 785 of 2022

Between:-

M/S. MANDIRA CHIT FUNDS PRIVATE LIMITED., H.No. 13-78, 2nd Floor, Warangal Road, Huzurabad, Opp: HDFC Bank, Huzurabad Branch, Represents by its Branch Foreman Sri N. Ganesh S/o Ankoos, Age: (32) years, Occupation: Foremen of above chit fund.

KESHABOINA THIRUPATHI & Others ...Disputant

OPPONENT No.1) KESHABOINA THIRUPATHI S/o RAJAKOMURAIAH, Age: 33 yrs, Occ: Business, R/o. H.No. 1-26, Bornapally, Huzurabad, Dist: Karimnagar.

OPPONENT No.2) BOGI SUDHAKAR S/o POCHAIAH, Age: 43 yrs, Occ: P.E.T, O/o. Z.P.S.S, Venkatapoor, R/o. H.No. 2-10-891, S.B.H Colony, Subedari, Hanamkonda, Dist: Warangal.

OPPONENT No.4) THOTA RAVINDER S/o RAMULU, Age: 34 yrs, Occ: Assistant Manager, H.D.F.C, Bank, Huzurabad Branch, R/o. H.No. 11-48, Banjarupally, Manakondur, Dist: karimnagar. ...Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you. But you have failed to receive the same. The above dispute is posted on **11-07-2024** for your appearance. On that day you have to appear in person at 11-00 A.M. before the Deputy Registrar of Chits, Karimnagar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR.**

నమస్తే తెలంగాణ CLASSIFIED

NAME CHANGE

★I SHAHEEN R/o H.No 1-2-149 Sha Sahab Street Karimnagar TS. Changed My Name As **SYEDA SHAHEEN W/o SYED ALEEMULLAH QUADRI**

NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

91827 77194

రైతుల అభీష్టం మేరకే 'భరోసా'

- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు
- పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్: వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు

తిమ్మాపూర్, జూన్ 25: రైతుల అభీష్టం మేరకే ప్రభుత్వం రైతు భరోసాను అందజేస్తుందని, సోషల్‌మీడియాలో వస్తున్న అవాస్తవాలను నమ్మవద్దని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో తిమ్మాపూర్‌లోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల అభిప్రాయం తీసుకున్నారు. అనంతరం జిల్లా స్థితిగతులపై కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు. తర్వాత మొగిలిపాలెం గ్రామానికి చెందిన రైతు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి తన అభిప్రాయాన్ని మంత్రితో వీడియోకాన్ఫరెన్స్‌లో వ్యక్తపరిచారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న 25మంది రైతుల నుంచి రాతపూర్వకంగా వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు. వీటిని జిల్లా వ్యవసాయాధికారి ప్రభుత్వానికి పంపించనున్నట్లు అధికారులు చెప్పారు. కార్యక్రమంలో డీఏవో బత్తిని శ్రీనివాస్, రైతు శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చత్రు నాయక్, ఏడీఏ అంజని, తహసీల్దార్ కనకయ్య, ఏవో సురేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గంగాధర, జూన్ 25 : గంగాధర రైతు వేదికలో 'రైతు భరోసా'పై వ్యవసాయ శాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామంలో ఏఈవోకు రైతులకు అనుసంధానంగా మరో ఉద్యోగిని నియమించాలని సూచించారు. ఇక్కడ గంగాధర, చొప్పదండి, రామడుగు మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బెడిసికొట్టిన 'ప్రణవ్' ప్లాన్
కౌశిక్‌దే పైచేయి

- కాంగ్రెస్‌కు షాకిచ్చిన హుజూరాబాద్ ఎమ్మెల్యే
- పోలీసులు అడ్డుకుంటే ఇంటి వద్దే ప్రమాణాన్ని ఊహించని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి
- ఆయన తీరుపై సొంత పార్టీ నేతల్లో వ్యతిరేకత

హుజూరాబాద్, రూరల్, జూన్ 25: కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు తలపెట్టిన 'ఆపరేషన్ చెల్పూర్' బెడిసికొట్టిందా..? తాను పన్నిన వ్యూహంలో తనే చిక్కుకున్నాడా..? అంటే రాజకీయ వర్గాల్లో అవుననే చర్చ జరుగుతున్నది. 'హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అవినీతికి పాల్పడ్డారని, ఉద్యోగాల పేరిట యువకుల వద్ద డబ్బులు వసూలు చేశారని, అలాగే ఆధారాలు లేకుండా బూడిద రవాణా విషయంలో మంత్రి పొన్నంపై ఆరోపణలు చేశాడని, అతనికి నిజాయితీ ఉంటే చెల్పూర్‌లోని హనుమాన్ ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని' ప్రణవ్ బాబు సవాల్ విసిరిన విషయం తెలిసిందే. ఈ సవాల్‌ను కౌశిక్‌రెడ్డి స్వీకరించబోడని భావించిన, ప్రణవ్‌బాబుకు ఊహించని షాక్ తగిలింది. దీనికి కౌశిక్ రెడ్డి ధీటుగా స్పందించారు. మంగళవారం వీణవంకలోని తన ఇంటి నుంచి చెల్పూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రమాణం చేసేందుకు బయలుదేరారు. కానీ పోలీసులు వచ్చి ఆయనను అక్కడే నిర్బందించారు. దీంతో కౌశిక్ రెడ్డి తన ఇంటి ఆవరణలోనే స్నానం చేసి తడి గుడ్డలతో విలేకరులు, పోలీసులు, ప్రజల ఎదుట వేంకటేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి చిత్ర పటాలను చేత పట్టుకుని వారిపై బహిరంగంగా ప్రమాణం చేశారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడ లేదని, తాను నమ్ముకున్న వేంకటేశ్వర స్వామిపై ప్రమాణం చేస్తున్నానని వెల్లడించంతో కాంగ్రెస్ నేతలకు దిమ్మతిరిగింది. సెల్ఫ్ గోల్ చేసుకున్నట్లయింది. వాస్తవానికి సవాల్ విసిరిన ప్రణవ్‌బాబు చెల్పూర్‌కు వెళ్లి అక్కడ ఆలయం వద్ద వేచి కౌశిక్ కోసం చూడాల్సి ఉంది. అయితే పోలీసులు ఆయనను సింగాపురంలోని ఇంటి వద్దే అడ్డుకొని గృహనిర్బందం చేశారు. అధికార పార్టీలో ఉన్న ప్రణవ్‌బాబు చెల్పూర్‌కు ఎందుకు చేరుకోలేకపోయాడు..? చేరుకుంటే పై చేయి అయ్యేది కదా..? అని సొంత పార్టీ నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు. పోలీసులు ప్రణవ్‌బాబును లైట్ తీసుకుంటున్నారని, అందుకే అడ్డుకున్నారని చర్చించుకుంటున్నారు.

చెప్పడు మాటలు విని తప్పటడుగులు?

ప్రణవ్‌బాబును డీఫేమ్ చేసేందుకు కొందరు కాంగ్రెస్ నాయకులు కుట్ర చేస్తున్నారని, అందులో అతను ఈజీగా బలైపోతున్నాడని వాదనలు వినిపిస్తున్నాయి. మొన్నటి దాకా ఈటల రాజేందర్ అనుచరుడిగా ఉన్న చెల్పూర్‌కు చెందిన ఒక నాయకుడి మాటలు నమ్మి ప్రణవ్ తప్పటడుగులు వేస్తున్నాడనే విమర్శలు సొంత పార్టీ నుంచే వినిపించాయి. ఉద్యోగాల కోసం ఆ నాయకుడు కౌశిక్ రెడ్డి పేరు చెప్పి డబ్బులు తీసుకున్నాడు. బాధితులు తనను ఎక్కడ అడుగుతారో..? అని ఉద్దేశంతో దీన్ని కౌశిక్ రెడ్డిపై నెట్టే ప్రయత్నం చేశాడని, అతడి మాటలు నమ్మి ప్రణవ్ బోల్తా పడ్డారని కొందరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వాస్తవంగా ప్రణవ్ బాబుకు ధైర్యం ఉంటే 'కౌశిక్ రెడ్డిని అనుమతించండి. నేను కూడా వస్తున్నా' అని పోలీసులకు సూచించవచ్చు కదా..? అని మేదావులు చర్చించుకుంటున్నారు. మంగళవారం నాటి విషయంలో ఎవరూ ఊహించని విధంగా కౌశిక్ రెడ్డి తన ఇంట్లో స్నానం చేసి తడి బట్టలతో విలేకరుల సమావేశంలో ప్రమాణం చేయడం సంచలనం సృష్టించడమే కాక అందరి దృష్టిని ఆకర్షించాడు. దీంతో పరోక్షంగా కౌశిక్‌రెడ్డిదే పైచేయి అన్నట్టుగా మారింది. తాను ఎక్కడికంటే అక్కడికి వస్తానని, వెనక్కి తగ్గేదే లేదని పరోక్షంగా సంకేతాలు ఇచ్చినట్లయింది. ఏదేమైనా మంగళవారం నాటి రాజకీయ సవాళ్ల ప్రతి సవాళ్ల ఎపిసోడ్లో.. కౌశిక్‌రెడ్డి పైచేయి సాధించారని, ఇకముందు తనను ఎదుర్కోవడం అంత సులువు కాదనే సంకేతాలు స్పష్టంగా ఇచ్చారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రణవ్ సరైన రాజకీయ వ్యూహం చతురతతో ముందుకు వెళ్లడం లేదని, ప్రతి దానికి ఊరుకులాడాల్సిన అవసరం లేదని సొంత పార్టీ నాయకుల విమర్శిస్తున్నారు.

అక్రమాలు బయటపడుతాయనే భయంతోనే హౌస్‌అరెస్ట్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి మద్దతు తెలిపేందుకు వెళ్తున్న జీవీఆర్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

మానకొండూర్, జూన్ 25: మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అవినీతి అక్రమాలు ఎక్కడ బయటపడుతాయోననే భయంతోనే హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని హౌస్‌అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ధ్వజమెత్తారు. కౌశిక్‌రెడ్డి హౌస్‌అరెస్ట్‌కు నిరసన తెలుపుతూ ఆయనకు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి హుజూరాబాద్‌కు వెళ్తున్న జీవీఆర్‌ను మానకొండూర్ పోలీసులు మంగళవారం అడ్డుకున్నారు. జీవీఆర్, నాయకులను పోలీసులు బలవంతంగా అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జీవీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు పిరికి పందలని సవాల్ స్వీకరించే దమ్ము వారికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు చేసిన సవాల్‌ను కౌశిక్‌రెడ్డి గౌరవంగా స్వీకరించారని గుర్తుచేశారు. మంత్రి పొన్నం చేసిన అక్రమాలను బయట పెట్టడానికి పూర్తి ఆధారాలతో చెల్పూర్ హనుమాన్ ఆలయానికి వెళ్తున్న కౌశిక్‌రెడ్డిని హౌస్‌అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా.. మీరు బీఆర్ఎస్ పార్టీపై, నాయకులపై చౌకబారు అరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మీకు దమ్ము, ధైర్యం లేదని అర్థం అయిందని. మరోసారి ఇలాంటి సవాళ్లు చేయవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో మానకొండూర్, శంకరపట్నం జడ్పీటీసీలు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు పొన్నం అనిల్‌గౌడ్, జక్కని సంజయ్, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.



వీణవంకలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటి ఆవరణలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

'ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి ప్రణవ్‌కు లేదు'

వీణవంక, జూన్ 25: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకుడు వొడితెల ప్రణవ్‌కు లేదని బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ నాయకులు ధ్వజమెత్తారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, వొడితెల ప్రణవ్ తన స్థాయికి తగ్గట్లు మాట్లాడాలని, పార్టీలు మారి చుట్టూ చేరిన వారితో కలిసి కులరాజకీయాలు చేసే పద్ధతిని మానుకోవాలని హితవు పలికారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రమాణం చేశారని, మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ప్రమాణం చేసి ఫైయాష్ రవాణాలో తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నామని కవ్వింపు చర్యలకు పాల్పడినా, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఆరోపణలు చేసినా, బీఆర్ఎస్ నాయకులపై దాడులకు దిగినా ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాడ సాధవరెడ్డి, వెంకటేశ్, మాజీ సర్పంచులు నీల కుమార్, కాంతారెడ్డి, కోమల్‌రెడ్డి, నాయకులు మ్యాక సమ్మయ్య, మూల పుల్లారెడ్డి, కాసర్ల సుధాకర్, సత్యనారాయణరావు, కామిడి శ్రీనివాస్‌రెడ్డి, వోరెం భానుచందర్, రాజయ్య, దాసారపు శంకర్, సంజీవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు టీఎన్జీవో నాయకుల శుభాకాంక్షలు

కలెక్టరేట్, జూన్ 25 : జిల్లా కలెక్టర్‌గా పమేలా సత్పతి తిరిగి కొనసాగుతుండగా, ఆమెను బుధవారం కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీవో నాయకులు కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నరసింహస్వామి, గూడ ప్రభాకర్‌రెడ్డి, మడిపల్లి కాళీ చరణ్, కిరణ్ కుమార్‌రెడ్డి, హర్మిందర్‌సింగ్, కోట రామస్వామి, నర సింహారెడ్డి, సబిత, మల్కా రాజేశ్వరరావు, ఒంటెల రవీందర్‌రెడ్డి, నేరెళ్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ అధ్యక్షుడిగా శ్రీధర్ రెడ్డి

చిగురుమామిడి, జూన్ 25 : మండల కేంద్రంలో కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా పన్యాల శ్రీధర్ రెడ్డి 13వ సారి ఎన్నికయ్యారు. మంగళవారం పాల కేంద్రంలో జరిగిన అధ్యక్ష పోటీలో సభ్యులు శ్రీధర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా చొప్పదండి సుధాకర్, పోతరవేణి అనిల్, పోలోజు రజిత ఎన్నికయ్యారు.

జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మాపూర్ రూరల్, జూన్ 25 : ఉద్యోగావకాశాల కల్పనకు నిర్వహిస్తున్న జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కొత్తపల్లిలోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ నిర్వహించిన మెగా జాబ్ మేళాను మానకొండూర్ ఎమ్మెల్యే సతీమణి కవ్వంపల్లి అనురాధతో కలిసి ప్రారంభించారు. జాబ్ మేళాలో 68 కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా, సుమారు 6 వేల మంది అభ్యర్థులు హాజరయ్యారని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్ కనకయ్య, ఎంపీపీలు ముద్దసాని సులోచనాశ్రీనివాస్ రెడ్డి, ఉట్కూరి రమణారెడ్డి, నాయకులు మోరపల్లి రమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మీరెడ్డి, వినయ్ కుమార్, పులి కృష్ణ, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహాపూర్ణాహుతి

కమాన్‌చౌరస్తా, జూన్ 25: భగత్‌నగర్ హరిహరక్షేత్రం అయ్యప్పస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా మహాపూర్ణాహుతి, చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా, ఈవో కాంతా రెడ్డి, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో మేయర్ సతీమణి వై అపర్ణ పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు కనుల పండువగా నిర్వహించారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

హుజూరాబాద్ రూరల్, జూన్ 25: పట్టణ సమీపంలోని వరంగల్ రోడ్డులో మంగళవారం ఎంవీఐ వేణు వాహనాల తనిఖీ నిర్వహించారు. అధిక లోడ్‌తో వెళ్తున్న, పత్రాలు సరిగా లేని వాహనాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేశారు.

మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

కలెక్టరేట్, జూన్ 25 : మాదకద్రవ్యాల నిర్మూలన సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పిల్లల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి అన్నారు. వాటితో కలుగుతున్న దుష్పరిణామాలపై వసతి గృహాల్లోని పిల్లలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం నగరంలోని జెడ్పీ క్వార్టర్స్‌లో గల సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌లో హాస్టల్ వార్డెన్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్, రూరల్ సీడీపీవో సబితా, అర్బన్ సీడీపీవో లక్ష్మీనారాయణ, డీసీపీవో శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, డాక్టర్ రంగారెడ్డి, పృథ్వీ రెడ్డి, కేశవ రెడ్డి, శ్రీనివాస్, కళింగ శేఖర్, విజయ్, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసనాలకు దూరంగా ఉండాలి

కమాన్‌చౌరస్తా, జూన్ 25: విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని డాక్టర్ గాలిపల్లి నాగేశ్వర్ సూచించారు. కరీంనగర్ సాన్విజూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీలో ప్రకృతి ఎన్జీవో ఆధ్వర్యంలో మంగళవారం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునీందర్, ప్రిన్సిపాల్ సిరిపురం ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల బదిలీ

కార్పొరేషన్, జూన్ 25 : కరీంనగర్ నగరపాలక సంస్థలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లను అంతర్గత బదిలీలు చేస్తూ నగర కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 28 మంది కంప్యూటర్ ఆపరేటర్లను ఇతర విభాగాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వారం క్రితం కంప్యూటర్ ఆపరేటర్ల బదిలీలు జరుగగా, ఈ బదిలీల తీరుపై కార్పొరేటర్ల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. కొందరిని మాత్రమే మార్పులు చేసి మరికొందరిని అదే ప్లేస్‌లో ఉంచడంపై కార్పొరేటర్లు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాగా, మంగళవారం కంప్యూటర్ ఆపరేటర్లందరినీ బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం విశేషం.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS / DISTRICT REGISTRAR AT : KARIMNAGAR

A.R.B. No. 784 of 2022

Between:-

M/S. MANDIRA CHIT FUNDS PRIVATE LIMITED., H.No. 13-78, 2nd Floor, Warangal Road, Huzurabad, Opp: HDFC Bank, Huzurabad Branch, Represents by its Branch Foreman Sri N. Ganesh S/o Ankoos, Age: (32) years, Occupation: Foremen of above chitfund. ...Disputant

Guguloth Chandravathi & Others ...Disputant

Opponent no.2) Potharaju Sambaiah S/o Buchaiah, Age: 42 yrs, Occ: Private Employee, Principal C/o Jagruthi Degree College, Vidyanagar, Huzurabad, Dist: Karimnagar.

Opponent no.4) Thodeti Jamuna W/o Ravinder, Age: 31 yrs, Occ: V.R.O, C/o Fundas School, Kashmeergadda, Karimnagar.

Opponent no.5) Pendyala Saraiah S/o Komuraiah, Age: 47 yrs, Occ: Principal C/o Jagruthi Degree College, Vidyanagar, Huzurabad, Dist: Karimnagar.

Opponent no.6) Boini Kiran Kumar S/o Rajaiah, Age: 32 years, Occ: Model School Teacher, R/o. H.No. 8-6-15, Jyothinagar, 5 inc line Road, Godavarikhani, Mdl: Ramagundam, Dist: Peddapalli. ...Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you. But you have failed to receive the same. The above dispute is posted on **11-07-2024** for your appearance. On that day you have to appear in person at 11-00 A.M. before the Deputy Registrar of Chits, Karimnagar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR.**

విద్యుత్ చౌర్యం కేసులో రూ.52,944 జరిమానా

ముకరంపుర, జూన్ 25: విద్యుత్ చౌర్యం కేసులో నిందితుడికి రూ.52,944 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఏపీటీఎస్, విజిలెన్స్ పోలీస్ స్టేషన్ సీఐ ఎండీ షాదుల్లాబాబా తెలిపిన వివరాల ప్రకారం.. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన కొంకటి లక్ష్మణ్ ఎలాంటి అనుమతి లేకుండా తన ఇంటికి అక్రమంగా విద్యుత్ వాడుకుంటుండగా, విద్యుత్ అధికారుల ఫిర్యాదు మేరకు ఏపీటీఎస్, విజిలెన్స్ పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. విచారణలో నేరం రుజువు కావడంతో జిల్లా ఒకటో అదనపు సెషన్స్ జడ్జి డీ వెంకటేశ్ నిందితుడికి రూ.52,944 జరిమానా లేదా మూడు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని సీఐ తెలిపారు. ఏపీటీఎస్, విజిలెన్స్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుళ్లు ఇంతియాజ్ మహమ్మద్ ఖాన్, టీ మహేశ్, విజిలెన్స్ సిబ్బంది ఉన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

హుస్నాబాద్‌లో బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్

చిగురుమామిడి, జూన్ 25: బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. నవాబ్ పేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోయిని వెంకటయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రెండు లక్షల చెక్కును మంగళవారం అతడి కుమారుడు, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు బోయిని మనోజ్ కుమార్‌కు హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు పెనుకుల తిరుపతి, కూతురు శరభంద రెడ్డి, కృష్ణమాచారి, పిల్లి వేణు, దామ సది, పూతరవేణి అనిల్, దామ శ్రీనివాస్ ఉన్నారు.

జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు

- గురుకులాల అధికారులపై జడ్పీ అధ్యక్షురాలి ఆగ్రహం

కరీంనగర్, జూన్ 25 (నమస్తే తెలంగాణ) : కరీంనగర్ జిల్లా ప్రజా పరిషత్తు స్థాయీ సంఘాల సమావేశాలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా జడ్పీ అధ్యక్షురాలు కనుమల్ల విజయ అధ్యక్షతన ఆర్థిక ప